# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027.సెల్.9440064440

సర్క్యులర్ నెం. 27/2023 తేది.13-11-2023

**డియర్ కామ్రేడ్స్,**

**70వ ఎన్.ఎఫ్.పి.టి.ఇ/ఎన్.ఎఫ్.టి.ఇ॥ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో....**

మన యూనియన్ ఆల్ ఇండియా కార్యవర్గ సమావేశాలు తేది. 03-11-2023 మరియు 04-11-2023న లక్నో పట్టణములో ఘనంగా జరిగినవి. ఈ సమావేశములో 29 సర్కిల్ కార్యదర్శులకు గాను 27మంది హాజరైనారు. 25 మంది ఆల్ ఇండియా కార్యవర్గ సభ్యులకు గాను 23 మంది హాజరైనారు. 10 మంది ఆహ్వానితులకు గాను 6 గురు హాజరైనారు. ఈ సమావేశాలలో ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్, న్యూ ప్రమోషన్ పాలసీపై తీవ్రంగా చర్చ జరిగింది. అదే విధంగా ఐ.డి.ఎ. మెర్జర్, డాట్/ బి.ఎస్.ఎన్. ఎల్. ఉద్యోగుల సమస్య, పరీక్షలు, ఎల్.డి.సి. /యు.డి.సి.ల సమస్యలు, కారుణ్య నియామకాలు, పే-స్కేల్స్‌ను 78.2% పై నిర్ణయించాలని (01-01-2007 నుండి), మెడికల్ ఇన్సూరెన్స్ గూర్చి, రెంట్ ఫ్రీ టెలిఫోన్‌ను ఎఫ్.టి.టి.హెచ్.గా మార్చుట, రెవెన్యూ ఆధారంగా సర్కిల్‌లను రీ-క్లాసిఫికేషన్ చేయుట, స్టాఫ్‌కు రావలసిన లివరీస్ (సోప్స్, టవల్స్, యూనిఫారం మొదలగు) గూర్చి, ఇ.పి.ఎఫ్./జి.పి.ఎఫ్. పై నున్న సందిగ్ధత తొలగించుట పై తీవ్ర చర్చలు జరిగిన తరువాత తీర్మాణాలు చేసి ఆమోదించనైనది. మరియు ఆర్గనైజేషన్‌ను గట్టి పరచుటకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా చర్చించుటము జరిగినది. మన రాష్ట్రం నుండి సర్కిల్ కార్యదర్శిగా నేను పాల్గొని అన్ని చర్చలలో పాల్గొనడము జరిగింది. అదే విధంగా మన రాష్ట్రంలోని పరిష్కారము కాని సమస్యలు కూడా తెలియచేయడం జరిగింది. ఇదే కాకుండా అన్ని యూనియన్‌లను కలుపుకొని 3వ వేజ్ రివిజన్ / పి.ఆర్.సి.ని సాధించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని తీర్మానించారు. బి.ఎస్.ఎన్.ఎల్.కు రెవెన్యూ సమకూర్చటానికి 4జి/5జి అవసరాన్ని మేనేజ్‌మెంట్ మరియు ప్రభుత్వంతో చర్చించాలని నిర్ణయించారు. తేది. 28-11-2023 న మానవ హారము ప్రోగ్రామ్ తర్వాత ఆందోళన కార్యక్రమము తీవ్ర స్థాయిన చేయాలని నిర్ణయించారు. ఏది ఏమైన 3వ వేజ్ రివిజన్ ను సాధించాలనే లక్ష్యంతో పని చేయాలన్నది దీని అర్థము గ్రహించగలరని విజ్ఞప్తి. తీర్మాణాలు (1) బి.ఎస్.ఎన్.ఎల్. 100% ప్రభుత్వ కంపెనీ అఫర్‌డెబుల్టీ మరియు ప్రాఫిడెబుల్టీ నిబంధన చూపించి వేజ్ రివిజన్‌ను ఇచ్చుటలేదు. ఇది స్ట్రెటజిక్ టెలికం సెక్టార్‌గా కన్యకుమారి నుండి కశ్మీరు వరకు పని చేస్తున్నది. అన్ని సందర్భాలలో అందరికి అందుబాటులో యుండి సేవలు చేస్తున్నది. 2వ వేజ్ రివిజన్ తేది. 01-01-2007 నుండి అమలులో యున్నది. 2002 నుండి అలవెన్సులలో మార్పు లేదు. కావున పై నిబంధనలు లెక్కల్లోనికి తీసుకోకుండా బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు 3వ వేజ్ రివిజన్ ను తేది. 01-01-2017 నుండి ఇవ్వాలని తీర్మానించారు. రెండో విధంగా. ఐ.డి.ఎ. 200% దాటింది. కావున 3వ సి.పి.సి. నిర్ణయము ప్రకారము ఐ.డి.ఎ. 50% దాటితే ఆటోమెటిక్‌గా ఐ.డి.ఎ. మెర్జర్‌కు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ /కేంద్ర ప్రభుత్వము పై ఒత్తిడి పెంచాలని తీర్మానించడమైనది.

2) 2వ వేజ్ రివిజన్ 68.8% ఐ.డి.ఎ. ప్రకారము ఇచ్చారు. కానీ అప్పటికే 78.2% పై ఆర్డర్స్ వచ్చియున్నవి. కావున 78.2% ఐ.డి.ఎ.ను ఆదారంగా చేసుకొని స్కేల్స్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. 78.2% ను 10-06-2013 న సాధించుకున్నాము. దాని ఆధారంగా స్కేల్స్ చేస్తే 9.4% పెరుగుదల యుండి స్కేల్ మారితే స్టాగినేషన్లు కొంత వరకు తగ్గుతవి, గమనించాలి.

3) ఇప్పుడున్న ప్రమోషన్ పాలసీ 17 సంవత్సరాల క్రిందిది దానిలో 150 పైగా వివరణలు ఇచ్చారు. దీనిలో ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్ లేదు. డి.ఒ.టి./బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగుల ప్రమోషన్‌లలో రెండు రకాలుగా యుండుట సరికాదు. కావున ఇద్దరి మధ్య తారతమ్యాలుండకుండా ఎగ్జిక్యూటీవ్‌ల ప్రమోషన్ పాలసీ ప్రకారం క్రొత్త ప్రమోషన్ పాలసీ సాధించాలని తీర్మానించారు.

4) బి.ఎస్.ఎన్.ఎల్.లో పనిచేస్తున్న వారికి రెండు రకాల పెన్షన్ పద్ధతియున్నది. ఒకటి డాట్, రెండవది బి.ఎస్.ఎన్.ఎల్. కానీ అందరి సాలరీలు ఒకటే, పని విధానము క్యాడర్లు ప్రకారము కూడా ఒక్కటే. కావున కంపెనీలో పనిచేస్తున్న వారికి వన్ కంపెనీ - వన్ పెన్షన్ విధానం తేవాలని నిర్ణయించారు.

5) బి.ఎస్.ఎన్.ఎల్. ఎం.ఆర్.ఎస్.ను గట్టి పర్చకుండా మెడికల్ ఇన్సరెన్స్ పాలసీ వల్ల ఉద్యోగులపై అధికంగా భారము పడుచున్నది. కావున ఒకవైపు బి.ఎస్.ఎన్.ఎల్. యం.ఆర్.ఎస్. బలోపేతము చేస్తూ ఇన్సరెన్స్ ప్రిమియం మొత్తము కంపనీ భరించాలని తీర్మానించారు.

6) బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు రెంట్ ఫ్రీ రెసిడెన్స్ కనెక్షన్సను ఎఫ్.టి.టి.హెచ్.కు మార్చుటమంచి విధానమే, కావున ఇప్పుడున్న కనెక్షన్‌లను ఎఫ్.టి.టి.హెచ్.లోనికి పూర్వంలాగా చేయాలని తీర్మానించారు.

7) టెలికం సర్కిల్సను రెవెన్యూ ఆధారంగా (3) భాగాలుగా చేయాలని అందులో భాగంగా (ఎ) స్మాల్ సర్కిల్స్ - 300 కోట్లకు తక్కువ (బి) మిడిల్ సర్కిల్స్ 300-600 కోట్లు (సి) పెద్ద సర్కిల్స్ 600, 900 కోట్లుగా చేసి దాని ఆదారంగా స్టాఫ్ జస్టిఫికేషన్ చేయాలని, ఖర్చు తగ్గించాలని తీర్మానించారు.

8) బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు ఇచ్చే లైవరీస్ (సోప్స్, టవల్స్, యూనిఫారం మొ॥నవి) 2019 నుండి ఇచ్చుట లేదు , దీనిపై డాట్ ఆర్డర్స్ లేవు, కావున స్టాఫ్‌కు న్యాయంగా వచ్చే లైవరీస్‌ని వెంటనే ఇవ్వాలని తీర్మానించారు.

9. ఇ.పి.ఎఫ్./జి.పి.ఎఫ్.లలో నున్న వ్యత్యాసాలు తగ్గించి 2000 - 2008 లలో నున్న పెండింగ్ కేసులు పరిష్కరించాలని తీర్మానించటారు.

10) టి.టి., జె.ఇ, జె.టి.ఒ, జె.ఎ.ఒ. పరీక్షలు ఫీల్డ్ రియాలిటీని బట్టి వెంట వెంటనే నిర్వహించాలని తీర్మానించారు. టి.టి. పరీక్ష ఆన్‌లైన్ కాకుండా ఆఫ్‌లైన్ లో నిర్వహించాలని తీర్మానించారు.

11) పంజాబ్ సర్కిల్‌లో 2014-15 న జరిగిన జె.టి.ఒ. పరీక్ష రిజల్ట్సను వెంటనే విడుదల చేసి ఆ తదుపరి జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి న్యాయం చేయాలని తీర్మానించారు.

12) కార్పోరేట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న ఎల్.డి.సి./యు.డి.సి. క్యాడర్‌ల వారికి కొన్ని సం॥ల నుండి ప్రమోషన్‌లు లేవు. కావున మినిమం టెస్ట్ పెట్టి ప్రమోషన్‌లు ఇవ్వాలని తీర్మానించారు.

13) తేది. 27-08-2023న జరిగిన టి.టి. పరీక్ష రిజల్ట్ తేది. 25-10-2023 న విడుదల చేసారు. ఈ పరీక్ష 15 సర్కిల్స్‌లలో జరిగింది. దానిలో మొత్తం 41 మంది ఉత్తీర్ణులయ్యారు. (ఒ.సి-27, ఒ.పి.డబ్ల్యూ.డి.-1, ఎస్సీ -13, ఎస్టీ-నిల్) మన రాష్ట్రంలో 3 గురు అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. కావున వాస్తవ పరిస్థితులను లెక్కలోనికి తీసుకుని టి.టి. పరీక్ష ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని కేంద్ర యూనియన్‌కు తెలియజేశాము.

14) తేది.31-10-2023 న 50% ఆన్‌లైన్ జె.ఇ. పరీక్ష నిర్వహించుటకు నోటిఫికేషన్ వచ్చింది. ఈ పరీక్ష 14 సర్కిల్‌లలో మాత్రమే జరుగుననని తెలియజేస్తూ, 2021/2022లలో నున్న ఖాళీలఆధారంగా ఈ పరీక్ష జరుగునని తెలియచేశారు. మన రాష్ట్రంలోని ఖాళీలు ఇలా ఉన్నవి. 2021 (ఒ.సి. - నిల్, ఎస్సీ - నిల్, ఎస్టీ -2) 2022 గాను ఖాళీలు ( ఒ.సి. -3, ఎస్సీ -1, ఎస్టీ-1) అంటే 2021, 2022 ల మొత్తం ఖాళీలు 7 అని తెలిపారు. పరీక్ష విధానము చెప్పారు. సెంటర్‌ల వివరాలు ఇచ్చారు.కానీ రిజిస్ట్రేషన్, పరీక్ష తేదీలు తర్వాత ప్రకటిస్తామనీ తెలియజేశరు.

15) కా॥ ఎల్. దామోదర్ రావు గారు తేది. 25-10-2023న ఆమెరికాలో మరణించారు. వారు పి & టి లోఆరితేరిన నాయకుడు, మంచి గుర్తింపు మరియు పోరాటపటిమ గల నాయకుడు. క్యాజువల్ మజ్దూర్ల మరియు ఫోన్ మెకానిక్‌ల సమస్యలపై పట్టు ఉన్ననాయకుడు. వారు దేనినైనా ముఖంపై మాట్లాడే తత్వం గలవారు. వారు పద్మారావునగర్‌లో నున్న యూనియన్ ఆఫీసుకు సంబంధించిన దస్తావేజులు స్వయంగా కా॥ ఒ.పి. గుప్తా గారిని పిలిచి వారిచేతిలో పెట్టారు. వారు లేనిలోటుతీరనిది, వారి సతీమణి రెండు సంవత్సరాల క్రితం మరణించినది. వారికి కూతురు, ముగ్గురు కుమారులున్నారు. వారందరు అమెరికాలోనే యున్నరు. వారి మరణానికి సర్కిల్ యూనియన్ ప్రగాఢ సంతపాన్ని తెలియచేస్తుంది.

కా॥ ఎల్.డి.ఆర్. అమర్ రహే.

16. తేది. 24-11-2023న మన యూనియన్ ఆవిర్భవించి 69 వసంతాలు పూర్తి అవుతున్నవి. కావున సమావేశాలు ఏర్పాటుచేసి ఎన్.ఎఫ్.పి.టి.ఇ /ఎన్.ఎఫ్.టి.ఇ. సాధించిన విజయాలను అందరికి తెలియజేయాలని కోరుచున్నాము. కావున 70వ ఆవిర్భావ దినోత్సవమును తేది. 24-11-2023 రోజున ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - బి.ఎస్.ఎన్.ఎల్. జిందాబాద్**

**విప్లవాభివందనములతో...**

మీ విధేయుడు

**(ఎ.రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,

ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**